ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

*



యాదాద్రి భువనగిరి

3

మంగళవారం 5 మార్చి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.145	215	244
సూర్యాపేట	రూ.165	230	260
నల్లగొండ	రూ.146	206	246

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 । కనిష్ఠం 24.0

సాగుకు 24 గంటలు



» వ్యవసాయ విద్యుత్‌పై అలర్ట్! » సాగుకు 24గంటల నిరంతర సరఫరాకు ఆదేశాలు

» అధికారులు, సిబ్బంది నడుమ సమన్వయలోపముంటే చర్యలు » జిల్లాలో విద్యుత్ సరఫరాపై డిస్కం సీఎండీ ముషారఫ్ సమీక్ష

వ్యవసాయ రంగానికి విద్యుత్‌సరఫరాపై అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో వ్యవసాయానికి విద్యుత్ వినియోగం పెరగడంతో కోతల్లేకుండా సరఫరా చేసేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. పంటలు చేతికందే వరకూ ఏక్షణంలో కూడా కరెంటు లేకపోవడం వల్ల పైరు ఎండిందనే అపవాదు రావద్దనే స్పష్టమైన లక్ష్యంతో రంగంలోకి దిగుతున్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యుత్ అధికారుల ఉన్నతస్థాయి సమీక్షలో సదరన్ డిస్కం సీఎండీ ముషారఫ్ సాగు రంగానికి విద్యుత్ సరఫరాపై ఉద్యోగులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

(ఆంధ్రజ్యోతిప్రతినిధి- నల్లగొండ)

నల్లగొండ జిల్లాలో నిడమనూరు,త్రిపురారం మండలాల్లో ఫిబ్రవరిలో విద్యుత్ కోసం రైతులు ధర్నా చేసిన అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి విచారణకు ఆదేశించడంతో ఉన్నతాధికారుల్లోనూ కదలిక వచ్చింది. విద్యుత్‌కోతలపై ధర్నాలకు సరఫరాలోటు సమస్య కానేకాదని, ఉద్యోగుల మధ్య సమన్వయలోపమే కారణంగా విచారణ కమిటీ తేల్చడంతో నల్లగొండ ఎస్ఈకి, మిర్యాలగూడ డీఈకి చార్జిమెమోలు జారీ చేయగా, తాజాగా సోమవారం మిర్యాలగూడ డీఈపై బదిలీవేటు వేయడం ద్వారా అధికారులు, ఉద్యోగులకు చురక తగిలించినట్లైంది.

యాసంగి సాగుకు అనూహ్యంగా పెరిగిన విద్యుత్ వినియోగం

జిల్లాలో యాసంగి సీజన్‌లో నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ, మూసీ ప్రాజెక్టుల కింద క్రాప్ హాలిడే ప్రకటించడం, దానికితోడు భూగర్భజలాలు అడుగంటడంతో ఈసారి యాసంగిసాగుకు విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. పండ్ల తోటలతో పాటు యాసంగి పంటలకు పూర్తిగా బోరుబావుల నీరే ఆధారమైంది. ఎండలు పెరగడం, భూగర్భజలాల నీటిమట్టాలు పడిపోవడంతో బోరుబావులకు విద్యుత్‌వినియోగం అనివార్యంగా పెరిగింది. ఈ డిమాండ్ నేపథ్యంలో మార్చిలో గరిష్ఠంగా 25ఎంయూడీ (మిలియన్ యూనిట్స్ పర్ డే) విద్యుత్ అవసరముంటుంద నే అంచనాతో సరఫరాలో లోటులేకుండా చూసేందుకు ప్రభుత్వం గ్రిడ్‌ల నుంచి విద్యుత్ సరఫరాకు సన్నాహాలు చేసింది. గతేడాది ఈ సీజన్‌లో సుమారు 18 నుంచి 19 మిలియన్‌యూనిట్ల వాడకం ఉంటే, ఈసారి దాదాపు 40 శాతానికి పైగా డిమాండ్ పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఎంతటి డిమాండ్ ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరాలో లోటు లేకుండా చూస్తామని ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో క్షేత్రస్థాయిలో పంపిణీలో లోపాల్లేకుండా చూసేందుకు ఉన్నతాధికారులు ఆదేశాలిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 2,17,660 వ్యవసాయ కనెక్షన్లుంటే, తాజాగా ఈ రెండు నెలల్లో 10వేల వరకు అదనపు వ్యవసాయకనెక్షన్లు ఏర్పాటయ్యాయని చెబుతున్నారు.

కరెంటు లేక పైరు ఎండిందన్న మాటే రావద్దు

"వ్యవసాయానికిచ్చే విద్యుత్ సరఫరాలో ఎక్కడా రాజీ పడొద్దు. కరెంట్ లేక పైరు ఎండుతుందనే మాటే రావద్దు. ప్రభుత్వ నిర్ణయం మేరకు వ్యవసాయఫీడర్లకు 24 గంటల నిరంతర సరఫరా కొనసాగాలి. రైతులు ఏ సమయంలో పంపుసెట్లు నడుపుకోవాలంటే ఆ సమయంలో ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా ఉండాలి. ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్ల మరమ్మతులుంటే జాప్యం లేకుండా పనులుచేయాలి. డిస్కం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా పనిచేయాలి.

- ముషారఫ్, సదరన్ డిస్కం సీఎండీ.

వ్యవసాయ ఫీడర్లకు నిరంతర సరఫరా



జిల్లాలో వ్యవసాయ ఫీడర్లకు నిరంతరం త్రీఫేజ్ విద్యుత్ సరఫరా కొనసాగించాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. 24 గంటలూ ఫీడర్లకు సరఫరా ఇవ్వాలని, రైతు తన బోరుబావి పంపుసెట్టును ఏ సమయంలో నడపాలని భావిస్తే, ఆ సమయంలో మోటారు పనిచేసేలా విద్యుత్ సరఫరా ఉండడమే తమ లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఎండాకాలంలో ఎదురయ్యే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులకు రోజుల తరబడి సమయం తీసుకోవద్దని, విద్యుత్ అధికారులే ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకువచ్చి ఒకే రోజులో మరమ్మతుచేసి మళ్లీ కనెక్షన్ పునరుద్ధరించాలని తాజా సమీక్షలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఎల్‌సీల విషయంలోనూ ప్రణాళికలేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, ఇతర ఏవైనా సమస్యలు తలెత్తినా ఉన్నతాధికారుల సూచనలతో అతిస్వల్ప సమయంలో పూర్తయ్యేలా చూడాలని అంతిమంగా వ్యవసాయానికిచ్చే విద్యుత్ సరఫరాలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని ఆదేశించడం ద్వారా క్షేత్రస్థాయి ఉద్యోగులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు.

ఎండలు మండే

జిల్లాలో ఎండల తీవ్రతకు ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి ఎండలు అధికంగా నమోదవుతున్నాయి. ఈ నెలలో ఎండలు ఇంకా అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మరో మూడు నెలలపాటు అంటే జూన్ మొదటి వారం వరకు ఎండలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్, మే మాసంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. జిల్లాలో అప్పుడే 36 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

- నల్లగొండ

భానుడి భగభగతో
తల్లడిల్లుతున్న ప్రజలు
ఉదయం 9 గంటల నుంచే
వాతావరణంలో వేడి



నిర్మానుష్యంగా నల్లగొండలోని దేవరకొండ రోడ్డు

ప్రస్తుతం సాధారణం కంటే అధికంగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలకు పోటీపడేలా ఉంటున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలకు తోడు వడగాడ్పులు కూడా వీచే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. అదేవిధంగా వడగాడ్పులతో పాటు వేడి వాతావరణం రోజుకు ఎక్కువైతే ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు.గత ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోవడంతో భూమిలో వాతావరణం వేడెక్కిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాతావరణంలో తేమశాతం తగ్గటం భూమిలో వేడి ఎండలను మరింత ఎక్కువ ఉండేలా పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఎండలో ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో బయటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. లేకుంటే అనేక అనారోగ్యానికి గురవుతారని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. రోజుకు కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల నీళ్ల తాగితే ఎండ నుంచి బయటపడవచ్చు. సాధారణంగా వివిధ పనులపై వెళ్లేవారితో పాటు ఉద్యోగాలు చేసేవారు సైతం జాగ్రత్తలు తీసుకుంటూ అదనంగా మరో లీటర్ నీరు అంటే నాలుగు లీటర్లు తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. వేసవిలో చెమట రూపంలో అధికంగా శరీరం నుంచి నీరు బయటకు వెళ్లిపోతుంది. దీంతో ఎప్పటికప్పుడు నీటిని తాగుతూ రక్షణ కల్పించుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. శరీరంలో ఉష్ణోగ్రతల మార్పులతో తలనొప్పి, జ్వరం, గొంతులో మంటలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఎండలో బయటికి వెళ్లి వచ్చినవారు కనీసం ఐదు నిమిషాల విశ్రాంతి తీసుకోవాలి.

చల్లటి పానీయాలకు భలే గిరాకి

ఎండలు మండుతుండటంతో ప్రజలు చల్లటి పానీయాల వైపు చూస్తున్నారు. కూల్ డ్రింక్‌లతో పాటు చెరుకు రసం, పుచ్చకాయలు, ఐస్ క్రీం, మజ్జిగ, లస్సీ వంటివి అధికంగా తీసుకుంటున్నారు. చల్లటి పానీయాలకు ధరలు కూడా మండుతున్నాయి. కూలర్లు కూడా పెద్దఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు కూలర్లు వాడుతుండగా కాస్త ఆర్థికంగా ఉన్నవారు ఏసీలను వినియోగిస్తున్నారు.

జిల్లాలో ఉష్ణోగ్రతలు(సెంటీగ్రేడ్లలో)

తేదీ	కనిష్ఠం	గరిష్ఠం
27న	24.2	34.0
28న	23.4	34.5
29న	23.8	35.0
1న	23.4	34.5
2న	23.6	35.0
3న	23.8	36.0
4న	24.0	36.5

ఎండలతో అప్రమత్తంగా ఉండాలి

ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వీలైనంత మేరకు ఉదయం సాయంత్రం వేళల్లో పనులు చూసుకోవాలి. అవసరమైతేనే బయటకు వెళ్లాలి. బయటకు వెళ్లేవారు గొడుగుతో పాటు టోపీని ధరించాలి. వీలైనంత మేరకు వదులుగా ఉన్న దుస్తులతో పాటు కాటన్ దుస్తులు ధరించాలి. జీన్స్‌తో పాటు పాలిస్టర్ వంటి దుస్తులను సాధ్యమైనంత వరకు వేసవిలో దూరంగా ఉంచాలి.

- విఠల్‌బాబు, ఎండీ జనరల్ ఫిజిషియన్



పల్లెల్లో తాగునీటికి కటకట



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

మార్చి నెల మొదటి వారంలోనే ఎండలు సుర్రుమంటున్నాయి. ఏడాది కాలంగా నల్లగొండ జిల్లాలో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. వ్యవసాయ బావులు పూర్తిగా ఎండిపోగా 200 అడుగుల లోతుకు మించి బోర్లు వేస్తేనే ఆగి ఆగిపోస్తున్నాయి. చెరువులు, కుంటలు సైతం వట్టిపోవడంతో అనేక గ్రామాల్లో తాగు నీటి సమస్య నెలకొంది. వేసవి తీవ్రరూపం దాల్చకముందే నివారణ చర్యల్లో భాగంగా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

- (మిర్యాలగూడ)



» అనేక గ్రామాల్లో సరఫరా కాని భగీరథ నీరు
» ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేస్తున్న జనం
» మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ
» ఉమ్మడి జిల్లాలో రూ, 17 కోట్లకు ప్రతిపాదనలు

దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ప్రజలు మంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడం, కృష్ణానదికి వరద సైతం రాకపోవడంతో జలాశయంలో నీటినిల్వలు గణనీయంగా పడిపోయాయి. ఫలితంగా ఎడమకాల్వ ఆయకట్టుకు నీటివిడుదల జరగలేదు. ఆయకట్టులో యాసంగి క్రాప్ హాలిడే ప్రకటించారు. రైతులు పంటల సాగుకు బోర్లు, బావులపైనే ఆధారపడాల్సి వచ్చింది. అధిక సంఖ్యలో బోర్ల వినియోగంతో కృష్ణపట్టెలో భూగర్భజలాలు తగ్గిపోయాయి. నల్లగొండ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 18.6 శాతం లోటుగా నమోదైయింది. సుమారు 14 మండలాల్లో సగటు వర్షపాతం కంటే తక్కువగా నమోదైయింది.

నల్లగొండ జిల్లాలో 2022 డిసెంబరులో భూగర్భజలం 4.51మీటర్లు కాగా 2023 డిసెంబరు లో 7.22 మీటర్ల లోతుకు పడిపోయింది. ఫిబ్రవరి నెలాఖరుకు మరింతగా పడిపోయింది.దీంతో గ్రామాల్లో మంచినీటికి వినియోగించే బోర్లలో నీటి లభ్యత తగ్గి తాగు నీటిఎద్దడి మొదలైంది. మూసీ, ఎస్సారెస్పీ కింద యాసంగిలో ఆన్‌అండ్‌ఆఫ్ కింద కాల్వలకు నీటి విడుదల చేయడంతో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని మండలాల్లో భూగర్భజలాలువృద్ధి చెందాయి. ప్రస్తుతంమంచినీటి సమస్య ప్రభావం అంతగా లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

వేసవి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కారాచరణ

వేసవిలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చకుండా అధికార యంత్రాంగం ముందస్తు కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే తాగు నీటి సమస్య ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి అవకాశం ఉన్న ప్రాంతాల్లో నూతన బోర్లు వేయడం, పాతబోర్లకు మరమ్మతులు చేయించడం, ప్రైవేట్ వ్యక్తుల బోర్ల నుంచి నీటిని కొనుగోలు చేయడం, దెబ్బతిన్న భగీరథ పైపులైన్లు మరమ్మతులు చేసి ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీరు సరఫరా చేయడం, నల్లాల ద్వారా ఇళ్లకు తాగునీరు సరఫరా చేసేలా చూడాలని సమస్య జటిలంగా వున్న చోట ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసేందుకు రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, తహసీల్దార్లు తదితర వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అంచనా వ్యయాన్ని రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెల 20లోగా అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది.

ఉమ్మడి జిల్లాలో రూ.17 కోట్లతో ప్రతిపాదనలు

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా పనులు చేపట్టేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపించారు. నల్లగొండ జిల్లాలో రూ.9.17 కోట్లు, సూర్యాపేట జిల్లాలో రూ.5.7 3 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.3కోట్ల పనులకు నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. నల్లగొండ జిల్లాలో 1,253 బోర్లకు రూ.4.17 కోట్లు, 1,014 పంపులకు రూ.2.06 కోట్లు వ్యయమవుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. ప్రధానం సూర్యాపేట జిల్లాలో నాగారం మండలం లో 2గ్రామాలు, జాజిరెడ్డిగూడెం 2, తిరుమలగిరిలో 8, హు జూర్‌నగర్ 2, గరిడేపల్లి 33, మఠంపల్లి 25, మేళ్లచెర్వు 9, చింతలపాలెం 4, నేరేడుచర్ల 1, పాలకవీడు 3, అనంతగిరి 17,చిలుకూరు 15, నడిగూడెం 6, మొత్తం 127 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాల్సివుంటుందని నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం.

వరికి ట్యాంకర్‌తో నీళ్లు



ఎండుతున్న పొలానికి ట్యాంకర్‌తో నీళ్లు పెడుతున్న శ్రీను

త్రిపురారం: నల్లగొండ జిల్లా త్రిపురారం మండలకేంద్రంలో వరి పంట ఎండిపోతుండటంతో ట్యాంకర్‌తో నీళ్లు పెడుతున్న దృశ్యాలు కన్నీరు పెట్టిస్తున్నాయి. రైతు నగిరి శ్రీను 4 ఎకరాలలో వరి సాగు చేయగా పంట చేతి కొచ్చే సమయంలో ఉన్న మూడుబోర్లు, బావి ఎండిపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది.

మూడు రోజులుగా నీటి సరఫరా బంద్

నాగార్జునసాగర్: చెంతనే కృష్ణమ్మ ఉన్నా సాగర్‌వాసులకు దాహార్తి తీరడం లేదు. మూడు రోజులుగా హిల్‌కాలనీ, పైలాన్‌కాలనీలలో ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచి స్థానికులు ఇబ్బందులుపడుతున్నారు. వేసవికి ప్రారంభానికి ముందే నీటి ఎద్దడి ఏర్పడితే వచ్చే నెల నుంచి ఎలా అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఫిల్టర్‌హౌజ్ ఏఈ బిక్షమయ్యను సంప్రదించగా కాలనీలకు నీటిని సరఫరా చేసే మోటర్లు మరమ్మతులకు గురయ్యాయని, పనులు చేయడానికి మరో రెండు రోజులు పడుతుందన్నారు.

ఇల్లు, ఎకరా పొలం పోకుండానే రిజర్వాయర్



దత్తాయిపల్లి సమావేశంలో మాట్లాడుతున్న విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి, మార్చి 4 : ఏ ఒక్కరి ఇల్లు ఎకరం భూమి పోకుండానే ఒక టీఎంసీ సామర్థ్యంతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలో ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, మాట్లాడారు. తనను గెలిపించినట్లే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయనుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతకుముందు వేల్పుపల్లిలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రుద్రమాదేవి, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, ధనావత్ మోహన్‌బాబు, బోళ్ల కనకలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గుట్ట బ్లాక్ అధ్యక్షుడు జీ మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, జిల్లా నాయకులు కొమిరిశెట్టి నర్సింహులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ చాడ భాస్కర్‌రెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

బొమ్మలరామారం : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పలు తండాలు, గ్రామాల్లో ఉపాధి నిధులతో చేపట్టే సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములునాయక్, తెలంగాణ స్టేట్ ఎస్టీ ఆదివాసి కార్యదర్శి మాడవత్ రాజునాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బాసరమ్‌బాబు, ఎంపీటీసీ శ్రీహరినాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నందరాజుగౌడ్, బొర్ర కష్ణ పాల్గొన్నారు.

పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

భువనగిరి అర్బన్, మార్చి 4 : ప్రజల నుంచి అందే అర్జీలను పెండింగ్ లేకుండా అధిక ప్రాధాన్యమిచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణిలో 45 అర్జీలు స్వీకరించగా రెవెన్యూ శాఖకు చెందినవి 34, పంచాయతీ 2, పౌరసరఫరాలు, మైనార్టీ, బీసీ సంక్షేమ, యాదగిరిగుట్ట ఆలయం, భువనగిరి మునిసిపల్, నీటి పారుదల శాఖలకు ఒక్కొక్కటిగా స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి వచ్చే ఫిర్యాదులను కూడా జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జగన్నాథరావు, డీఆర్డీవో కృష్ణన్, కలెక్టరేట్ ఏవో జగన్, సూపరింటెండెంట్ రాంమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, యాదగిరిగుట్ట ఆలయ పరిధిలో మీడియా పాయింట్, గదులు ఏర్పాటుచేయాలని కోరుతూ తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అధ్యక్షుడు గంధమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి కొల్లోజు శివ, నాయకులు నరేష్, నర్సింహా వినతిపత్రం అందజేశారు.

అక్రమ పట్టా మార్చాలని ధర్నా

రిజిస్ట్రేషన్ ప్లాట్లను అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై, వెంచర్ యజమాని వెంకటేశ్వరరావుపై చర్యలు చేపట్టాలని బాధితులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. బాధితులకు లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్‌నాయక్ మద్దతు తెలిపారు. భువనగిరి మండలం వడపర్తిలో 121 మంది గ్రామస్తులు పలు సర్వే నంబర్లలో డీవీఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా 14.20 ఎకరాల్లో ప్లాట్లు కొనుగోలుచేశారు. ఆయా ప్లాట్లను బొమ్మలరామారం మండలం మర్యాలకు చెందిన దయాకర్‌రెడ్డి అక్రమంగా పట్టా చేయించుకుని రైతుబంధు కూడా పొందుతున్నాడని, ప్లాట్ల వద్దకు బాధితులు వెళ్లకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంధార్‌నాయక్, బాధితులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో నేటి నుంచి శివరాత్రి మహోత్సవాలు

4



దివ్యాంగులైన విద్యార్థులకు సరైన సేవలు అందించాలి

మోత్కూరు, మార్చి 4: భవిత కేంద్రానికి వచ్చే దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీతో పాటు ఇతర సేవలు సక్రమంగా అందించాలని ఐఈ జిల్లా కోఆర్డినేటర్ పెసర లింగారెడ్డి ఆదేశించారు. సోమవారం మోత్కూరు భవిత కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. భవిత కేంద్రం ద్వారా అందుతున్న సేవలు ఎలా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రతీ సోమవారం వైద్యుడు జగిని శ్రీనివాస్ అందిస్తున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాజిడి రవీందర్‌రెడ్డి, ఐఈఆర్‌పీలు షాజహాన్, షబనా, డాక్టర్ శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

పత్తి గోదాములో అగ్ని ప్రమాదం

» సుమారు రూ.20కోట్లకు పైగా ఆస్తినష్టం » మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది చర్యలు



పత్తి గోదాములో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వలిగొండ, మార్చి 4: పత్తి గోదాములో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో గోదాములో నిల్వ చేసిన పత్తి దగ్ధమైంది. సోమవారం రాత్రి వలిగొండ మండలంలోని టేకులసోమారం గ్రామ పరిధిలో చిరాగ్ వేర్ హౌస్‌లో ఈ సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ పర్యవేక్షణలో ఉన్న గోదాములో సీసీఐ అధికారులు పత్తి నిల్వ చేశా రు. చిరాగ్ వేర్ హౌస్‌లో సుమారు 10గోదాములు ఉండగా వాటిలో 4వ నెంబర్ గోదాములో అగ్ని ప్రమాదం జరిగింది. అందులో ఉన్న 5,200పై చిలుకు బేళ్ల పత్తి దగ్ధంకాగా, దాని విలువ సుమారు రూ.20కోట్ల పైగా ఉంటుందని సీసీఐ అధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అగ్ని ప్రమాదానికి సమీపంలోని తగలబెట్టిన చెత్త నుంచి నిప్పు రవ్వ లు పడి మంటలు వ్యాపించాయా..? గోదాములో షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందా..? మరేదైనా కారణం అయి ఉంటుందా అనే కోణంలో అధికారులు ఆరాతీస్తున్నారు. అర్ధరాత్రి 10.30వరకు ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నా మంటలు అదుపులోకి రావడం లేదు. నష్టం తగ్గించడానికి సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మహేందర్‌లాల్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

యాదగిరిక్షేత్రంలో నేటి నుంచి
శివరాత్రి మహోత్సవాలు



శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటుచేసిన చలువ పందిళ్లు

యాదగిరిగుట్ట, మార్చి 4: యాదగిరికొండపైన అనుబంధ దేవాలయమైన రామలింగేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు శైవాగమ పద్ధతిలో శివరాత్రి మహోత్సవాలు కొనసాగనున్నాయి. శివాలయ ఉద్ఘాటన అనంతరం రెండోసారి ఉత్సవాలు కొనసాగనుండడంతో దేవస్థాన అధికారులు ముందస్తుగానే ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విఘ్నేశ్వరుడికి తొలి పూజలతో స్వస్తిపుణ్యావాచనంతో ఉత్సవాలకు శ్రీకారం పలకనున్నారు. ఈ నెల 7వ తేదీ రాత్రికి శివాలయ కల్యాణమండపంలో కొనసాగే శివకల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు రూ.516 టిక్కెట్, 8న మహాశివరాత్రి రోజున ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగే అభిషేక పూజలకు రూ.300 టికెట్, రాత్రి మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకంలో పాల్గొనేందుకు రూ.516, 9వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు లక్షబిల్వార్చన పూజల్లో రూ.516 టికెట్‌గా నిర్ణయించారు. ప్రతీ సేవలోనూ ఇద్దరు భక్తులు మాత్రమే పాల్గొనాలని అధికారులు తెలిపారు. 10వ తేదీ మధ్యాహ్నం యాగశాలలో మహాపూర్ణాహుతితో శివరాత్రి మహోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

హరిహరులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం హరిహరులకు విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండగుహలోని స్వయంభూ లక్ష్మీనారసింహుడికి పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో.. అనుబంధ శివాలయంలోని రామలింగేశ్వరుడికి, స్ఫటిక మూర్తులకు శైవాగమ పద్ధతిలో నిత్యవిధి కైంకర్యాలు నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో నిత్య తిరుకల్యాణోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.21,33,980ల ఆదాయం సమకూరినట్టు అధికారులు తెలిపారు. స్వామివారిని ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్ దర్శించుకున్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ - మూసాపేట్ | తారకరామ - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | ముకుంద్ - మేడ్చల్
వైజయంతి ఎ/సి - నాచారం | SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు
GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




B M CREATIONS RELEASE

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ | శ్రీవివాహ టాకీస్ - నర్సాపూర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | మమ్మ 70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | సర్దార్ 70 ఎ/సి - అల్వాల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | ముకుంద్ 70 - మేడ్చల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్

» అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అర్చక, ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం చేసింది. బోర్డు చైర్మన్ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, విశ్రాంత హైకోర్టు జడ్జి వామన్‌రావు ఇతర అధికారులు సచివాలయంలో సోమవారం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలు ఈ సమావేశంలో కొలిక్కి వచ్చాయి. ప్రధానంగా, దేవాదాయశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దులో వేతనాలు పొందుతున్న అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని తీర్మానం చేశారు. అయితే, ఒకేసారి అందరికి కాకుండా దశల వారిగా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. మొదటి విడతలో రూ.50 వేలలోపు వేతనం ఉన్నవారికి, అనంతరం పలు దఫాల్లో మిగతా వారికి హెల్త్ ఇన్సురెన్స్ కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని జిల్లాల నుంచి అర్చక, ఉద్యోగుల సమాచార సేకరణ ప్రక్రియ తక్షణం ప్రారంభించాలని దేవాదాయశాఖ అధికారుల్ని కోరారు.

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు: కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అసలు భవిష్యత్తే లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ అంటేనే ఆదివాసీల గడ్డాగా పేరుందని, ఈ ప్రాంతంలో కొమురంభీం, రాంజీ గోండు స్ఫూర్తిగా ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశీస్సులతో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు కూడా భవిష్యత్ లేదని ఆయన అన్నారు.

గతేడాది యాసంగి సీఎంఆర్ గడువు పెంపు

» మే 15 తేదీ వరకు అవకాశం కల్పించిన కేంద్రం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గతేడాది(2022- 23) యాసంగి సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ గడువును రానున్న మే నెల 15 తేదీ వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సీఎంఆర్ గడువు పెంచాలని గత ఫిబ్రవరి నెల 23 తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొని ఈ ఉత్తర్వులు ఇచ్చింది. బియ్యం రీసైక్లింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లుల వారీగా లిఖితపూర్వకంగా షెడ్యూలు తీసుకొని, ఎఫ్‌సీఐకి డెలివరీ చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎఫ్‌సీఐ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, డెలివరీ సమయంలో బియ్యాన్ని పరీక్షించి తీసుకోవాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్.. వివిధ జిల్లాల మేనేజర్లు, డీఎస్‌వోలకు సోమవారం సర్క్యులర్ జారీచేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యంలో ఇటీవల టెండర్లు పిలిచిన 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మినహాయించి.. మిల్లింగ్ ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

5-6 నెలల తర్వాత..

ఈ సర్కారుండదు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సిటింగ్ ఎంపీలు నామా నాగేశ్వరరావుకు ఖమ్మం, మహబూబాబాద్‌లో మాలోతు కవితకు మరోసారి పోటీకి అవకాశం ఇవ్వాలని ఈ భేటీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జులుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డిని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, వారిపై ఉండే వ్యతిరేకతను బీఆర్ఎస్‌కు అనుకూలంగా మార్చుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేద్దామని పార్టీ శ్రేణులతో అన్నారు. బీఆర్ఎస్‌ను వీడుతున్న వారివల్ల పార్టీకి ఎటువంటి నష్టం ఉండబోదని.. అలాంటి పరిణామాలను చూసి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం.. ఖమ్మంలోనూ బహిరంగ సభ చేపడతామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ ఓడిపోయినా.. అధైర్యపడాల్సిన పనిలేదని, నాయకులు ధైర్యంతో ముందడుగు వేయాలని సలహా ఇచ్చారు. పార్టీని పటిష్ఠం చేసుకోవడంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికీ ముగ్గురితో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "బీఆర్ఎస్ పాలనలో సాగునీరు, తాగునీరు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడంతోపాటు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినప్పటికీ.. వారు మనకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. మన విలువ ప్రజలకు తొందరలోనే తెలుస్తుంది" అన్నారు. రాష్ట్రంలో రైతు బంధు, దళితబంధు వంటి పథకాలు ఎన్నికల కోసం తేలేదని, ఒక విజన్‌తో తెచ్చానని కేసీఆర్ చెప్పారు.



తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో మాట్లాడుతున్న కేసీఆర్

ఎన్టీఆర్‌లాంటి నేతకే తప్పలేదు..

"రాజకీయాల్లో గెలుపోటములు సహజమే. ఎన్టీఆర్ లాంటి నేతకే ఒడుదొడుకులు తప్పలేదు.. ఆయన ముందు మనమెంత?" అని కేసీఆర్ ఈ భేటీలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో పాతాళానికి పడిపోయి కూడా మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని పేర్కొన్నారు. "అప్పట్లో టీడీపీ మన పార్టీ కంటే దారుణంగా ఓటమి చవిచూసింది. అయినప్పటికీ.. తప్పులను సరిదిద్దుకొని తిరిగి చేజిక్కించుకుంది" అని పార్టీ శ్రేణులకు గుర్తుచేశారు. "అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓడిపోవడం కూడా మంచిదే.. గుర్రం ఏదో.. గాడిదేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చింద"ని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాగా.. ఈ సమీక్షా సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాలేదు. వెంకటరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం లాంచనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నలుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు

రెండు రోజుల సమీక్షల అనంతరం కేసీఆర్ తమ పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు.

కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలకు చెప్పండి: హరీశ్

అధికారంలోకి వచ్చి 3 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని.. అసంపూర్తిగా అమలుచేసిన రెండు, మూడు హామీల చూపించి అన్నీ చేసినట్లు ప్రచారం చేసుకుంటోందని.. రాష్ట్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలని పార్టీ నేతలతో మాజీ మంత్రి టి.హరీశ్ రావు పేర్కొన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమీక్ష అనంతరం తెలంగాణ భవన్‌లో ఆ రెండు నియోజకవర్గాల అభ్యర్థులు, ముఖ్యనేతలతో హరీశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలపై ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు ఢిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలవాలన్నారు. కాగా.. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీనే కాక ఎవరు పోటీ చేసినా ఎదుర్కొంటామని.. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారన్నారు.



సిరిసిల్ల జిల్లా నారాయణపూర్‌లో జరిగే రేణుకామాత జమదగ్ని కల్యాణానికి రావాల్సిందిగా కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న గౌడ సంఘం నేతలు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరుబాట

» 6న నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలు

» 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పోరు బాటకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అనుమతులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను తమపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాలవద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ బాధితులను కలుపుకొని ఈ ధర్నాలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా 33 జిల్లాల పరిధిలో ఈనెల 7న జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించాలని చెబితే రక్తమాంసాలు పీలుస్తున్నామని నాడు విమర్శించారన్నారు. గతంలో తాము ఎల్ఆర్ఎస్ తెస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దుచేస్తామని గతంలో భట్టివిక్రమార్క చెప్పారని, నో ఎల్ఆర్ఎస్.. నో టీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని ఉత్తమ్ చెప్పారని, జనం సొమ్ము దోచుకోవడానికి ఎల్ఆర్ఎస్ తెచ్చారని సీతక్కకూడా అన్నారని పేర్కొన్నారు. ప్రజలపై ఆర్థికభారం మోపడానికి రంగం సిద్ధం చేశారని, రాష్ట్ర ప్రజల ద్వారా రూ.20వేల కోట్లు రాబట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు నేతలతో కేటీఆర్ భేటీ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యాచరణపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరును ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లి.. ఆయన పేరును ఖరారు చేయనున్నట్లు సమాచారం.

బయట పడిన చీకటి ఒప్పందం

» సభలో బీజేపీ, కాంగ్రెస్‌ల నైజం వెల్లడి

» చెవిలో పూలు పెట్టిన మోదీ, రేవంత్

» లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ సాయం: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉన్న చీకటి ఒప్పందం మరోసారి బయట పడిందని, ఆదిలాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి అలై బలై తీసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోదీ వద్ద మోకరిల్లడాన్ని.. యావత్ తెలంగాణ చూసిందని, వారిద్దరి మధ్య ఉండే బడే భాయ్.. చోటే భాయ్ బంధం ప్రజల ముందే బహిర్గతమైందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో సోమవారం మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీల మధ్య అవగాహన కుదిరిందని, ఉత్తర తెలంగాణలో బీజేపీకి కాంగ్రెస్ సహాయం చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజల చెవిలో రేవంత్‌రెడ్డి కాలీఫ్లవర్ పెడితే.. మోదీ కమలం పువ్వు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి రుణం అడిగితే.. కేంద్రం ఇబ్బంది పెట్టిందని.. అదే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తీసుకోవడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఒక్క మాట కూడా అనరని, మాజీ సీఎం కేసీఆర్‌పై మాత్రం ఒంటికాలితో లేస్తారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ.. అదానీ బంధంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే.. రేవంత్ మాత్రం అదానీతో ఒప్పందం చేసుకుంటున్నారని, ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతల్లో ఎవరిని నమ్మాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు.

ఓఆర్ఆర్ లీజు బేస్ ప్రైస్ రూ.7300 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించడంపై నిరుడు ఏప్రిల్ 28న 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికతో ప్రచురించిన కథనం రాష్ట్ర రాజకీయాల్లో దుమారం సృష్టించింది. తాము అధికారంలోకి వచ్చాక దీనిపై విచారణ జరిపిస్తామని టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి అప్పట్లో ప్రకటించారు. సీఎం కాగానే దీనిపై హెచ్ఎండీఏ అధికారుల నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరారు. టెండర్లు ఆహ్వానించినప్పుడు బేస్‌ప్రైస్‌ను ప్రభుత్వం ప్రకటించకపోయినప్పటికీ.. టెండర్ వేసిన నాలుగు సంస్థల్లో ఐఆర్‌బీ సంస్థ రూ.7272 కోట్లు, దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రా రూ.7007 కోట్లు, గవర్ కన్‌స్ట్రక్షన్ రూ.6767 కోట్లు, ప్రస్తుతం టోల్ వసూలు చేస్తున్న ఈగల్ ఇన్‌ఫ్రా రూ.5643 కోట్ల మేర బిడ్‌లను కోట్ చేశాయి. అత్యధికంగా కోట్ చేసిన ఐఆర్‌బీ సంస్థను.. 'మరింత అధికంగా చెల్లిస్తారా?' అని ప్రభుత్వ వర్గాలు కోరగా రూ.7380 కోట్లు చెల్లించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఓఆర్ఆర్‌పై ఏటా పెరిగే వాహనాలు, 3 నుంచి 4 శాతం మేర పెరిగే టోల్ చార్జీలతో ఏడాదికి కనీసం ఐదు శాతం ఆదాయం పెరిగినా సర్కారుకు భారీగా ఆదాయం పెరుగుతుంది. అయినా.. 30 ఏళ్ల లీజుకు బేస్‌ప్రైస్‌ను రూ.7300 కోట్లుగా నిర్ణయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. ఓఆర్ఆర్ టీవోటీ ఫైనాన్షియల్ బిడ్‌ల ఇనిషియల్ ఎస్టిమేటెడ్ కన్సెషన్ వాల్యూను (ఐఈసీవీ) నిర్ధారించడానికి అప్పట్లో ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీయే రూ.7380 కోట్ల లీజు చెల్లించడానికి ఐఆర్‌బీ సంస్థను ఒప్పించినట్లు తెలిసింది. ఈ మేరకు.. గత ఏడాది ఆగస్టు 12 అర్ధరాత్రి నుంచి ఓఆర్ఆర్ ప్రైవేటు సంస్థ లీజులోకి వెళ్లగా, 11వ తేదీనే ప్రభుత్వానికి రూ.7380 కోట్ల చెక్కు అందింది. దాన్ని హెచ్ఎండీఏ ఖాతాలో 12న జమ చేయగా, మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ సొమ్మును రాష్ట్ర ఖజానాకు మళ్లించారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ మహా నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు వాడతామని.. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కానీ, ఆ సొమ్మును రైతు రుణమాఫీకి వినియోగించినట్లు సమాచారం.

రహదారులు రక్తసిక్తం!

» రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం

కొత్తకోట, సదాశివపేట, పటాన్ చెరు, బోయినపల్లి, మార్చి 4: రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తమయ్యాయి! వేర్వేరు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం చెందారు. నిశ్చితార్థానికి వెళ్తున్న కుటుంబసభ్యుల కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అందులోని వారిలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణం బసవన్నకుంటకు చెందిన సలీమాబీ మనవడు అలీకి హైదరాబాద్‌లోని ఓ కుటుంబంతో పెళ్లి సంబంధం ఖాయమైంది. సోమవారం హైదరాబాద్‌లో నిశ్చితార్థం ఉన్నందున సలీమా బీ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రాత్రి ఎర్టిగా కారులో బళ్లారి నుంచి బయలుదేరారు. అలీ డ్రైవింగ్ చేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కొత్తకోట సమీపంలోని బైపాస్ రోడ్డులో వారి కారు జాతీయ రహదారి పక్కనున్న చెట్టును ఢీకొంది. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. దీంతో ఘటనా స్థలంలోనే అబ్దుల్ రెహమాన్ (39), రుమానా (2), సలీమా బీ (95), రోషిణి (4), హసిఫా రిఫాత్ (7 నెలలు) మృతి చెందారు. అలీ, షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. తర్వాత షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అతి వేగం, నిద్రమత్తు ప్రమాదానికి కారణంగా తెలుస్తోందన్నారు. ఈ ప్రమాదంలో చిన్నదెబ్బ కూడా తగలకుండా సమీరా (8) బయటపడింది.

ఇదిలా ఉండగా.. బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరూ దుర్మరణంపాలైన ఘటన కామారెడ్డి జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. సదాశివనగర్‌కు చెందిన దంపతులు ఏనుగు జనార్దన్ రెడ్డి(49), ఏనుగు ప్రతిభ (42) మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో తమ బంధువు మృతి చెందడంతో అంత్యక్రియలకు స్కూటీపై బయలుదేరారు. పద్మాజీవాడి వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి అతి వేగంగా ఢీకొట్టడంతో స్కూటీపై నుంచి వారిద్దరూ కింద పడ్డారు. ప్రతిభపై నుంచి వాహనం వెళ్లడంతో ఆమె శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. జనార్దన్ కాలుపై నుంచి కూడా వాహనం వెళ్లడంతో కాలు తెగి రోడ్డుకే అతుక్కుపోయింది. అతన్ని వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించిన కొద్దిసేపటికే మృతి చెందాడు. కాగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐనోల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిహార్‌కు చెందిన సూరజ్(34), ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్(30) అనే భవన నిర్మాణ కార్మికులు మృతి చెందారు. ఆదివారం రాత్రి పల్సర్ బైక్‌పై పటాన్‌చెరు నుంచి ఐనోల్ మీదుగా కంజర్ల గ్రామం వైపు వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉండగా..రోడ్డు పక్కన పార్క్ చేసివున్న బొలేరో వాహనాన్ని షేక్ మహ్మద్ హుస్సేన్ (14) అనే విద్యార్థి నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. శనివారం జరిగిన ఘటనలో అతను చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా వెనుక కూర్చున్న మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.



వనపర్తి జిల్లా ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఔటర్‌పై కారు ఢీకొని.. ఆర్మీ జవాన్ దుర్మరణం

నార్సింగ్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుండగా గచ్చిబౌలి నుంచి ఎయిర్ పోర్టు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆర్మీ జవాను మృతిచెందాడు. నార్సింగ్ వద్ద సోమవారం ఈ ఘటన జరిగింది. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. మృతుడు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌లో ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారని, అయన పేరు కులాన్ అని నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే కులాన్‌ను ఓ రెడీ మిక్సర్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఘటన తర్వాత కులాన్ మృతదేహం చాలా సేపటి దాకా అక్కడే ఉందని, వాహనదారుల్లో ఎవ్వరూ పట్టించుకోలేదని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. మరి.. కులాన్ ఔటర్ రింగ్ రోడ్డువైపుకు ఎందుకు ఎక్కాడు? ఎక్కడికి వెళుతున్నాడు? అనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాదచారులకు ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశం ఉండదు. కొంతమంది ఎయిర్ పోర్టుకు గానీ, గచ్చిబౌలికి గానీ వెళ్లాలన్నా ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ఎక్కి షేరింగ్ ట్యాక్సీలను ఆపి ఎక్కడం లేదా లిఫ్ట్ అడిగి ఎక్కడం చేస్తుంటారు. ఆ రకంగా ఇతను ఎక్కడకైనా వెళ్లేందుకు వచ్చాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాళేశ్వరం అక్రమాలపై న్యాయవిచారణ

» కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్3(1) ప్రకారం ఆదేశిస్తాం

» సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఎంక్వైరీ

» మా విజ్ఞప్తి మేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్‌ఏ కమిటీ

» హైకోర్టుకు లిఖితపూర్వకంగా నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

» కాంగ్రెస్ నేత నిరంజన్ పిటిషన్ నాలుగు నెలలకు వాయిదా

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై న్యాయవిచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖిత పూర్వకంగా తెలిపింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్-1952 సెక్షన్ 3 (1) అధికారాలను ఉపయోగించుకుని విచారణకు ఆదేశిస్తామని నివేదించింది. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ నేత జి.నిరంజన్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం సోమవారం మరోమారు విచారణ చేపట్టింది. దీనిపై ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలన్న హైకోర్టు గత ఆదేశాల మేరకు.. అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ వాదనను ధర్మాసనానికి తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిరుడు అక్టోబర్ 24, 25 తేదీల్లో ప్రాజెక్టును సందర్శించి.. ప్రాథమిక విచారణ చేపట్టిందని.. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుకు కారణాలు వివరిస్తూ గత నవంబర్ 1న ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని అథారిటీ తన లేఖలో సూచించిందని ఏజీ పేర్కొన్నారు. "డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేఖ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తునకు ఆదేశించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. సదరు ప్రాథమిక నివేదిక ఆధారంగా ప్రభుత్వం పలుచర్యలు తీసుకుంది. ఈఎన్సీ (ఐ) రామగుండం ఎన్.వెంకటేశ్వర్లు సర్వీసును టెర్మినేట్ చేశాం. దాంతోపాటు ఈఎన్సీ (జనరల్)ని రాజీనామా చేయాల్సిందిగా కోరాం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులైన అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాం." అని వివరించారు. అలాగే.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలంటూ ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్ఏకి లేఖ రాసిందని.. ఈమేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్ఏ ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ మార్చి 1న ఆదేశాలిచ్చిందని వెల్లడించారు. బరాజ్‌ల దుస్థితికి కారణాలు.. పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫారసు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల నేపథ్యంలో విచారణను నాలుగు నెలలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

DM UNIVERSAL STUDIOS THRO 9030161717



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

చెరువుల్లోకి కృష్ణా, గోదావరి జలాలు మళ్లించాలి



చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ టౌన్, మార్చి 4: చౌటుప్పల్ మునిసిపాలిటీలోని చెరువుల్లోకి కృష్ణా, గోదావరి జలాలు మళ్లించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. లక్కారం చెరువులోకి బస్వాపురం రిజర్వాయర్ నుంచి, తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్ట్ నుంచి కృష్ణాజలాలు మళ్లించి తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మునిసిపాలిటీ కార్యదర్శి బండారు నర్సింహ్మా, నాయకులు ఎండి. పాషా, దండ అరుణ్ కుమార్, చీకూరి ఈదయ్య, ఆకుల ధర్మయ్య, దాడి సురేందర్‌రెడ్డి, బత్తుల దాసు, వి. శ్రీను, బాలయ్య, స్వామి, కృష్ణ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, రాములు, మల్లేశం, నర్సింహ పాల్గొన్నారు.

నేడు భువనగిరి మునిసిపల్ బడ్జెట్ సమావేశం

భువనగిరి టౌన్, మార్చి 4: భువనగిరి మున్సిపల్ బడ్జెట్ సమావేశం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించనున్నారు. ఆర్థిక సంవత్సరానికి రూ.46.88కోట్ల అంచనా బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదం కోసం అధికారులు ప్రవేశపెట్టనున్నారు. మున్సిపల్ అవిశ్వాస రాజకీయాల నేపథ్యంలో గత నెల 28న నూతన చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక తర్వాత తొలి సమావేశం జరగనుంది. బడ్జెట్ సమావేశం అనంతరం త్వరలోనే సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని పాలకపక్షం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'

భువనగిరి అర్బన్, మార్చి 4: వేంకటేశ్వర ఆలయ నిర్మాణం పేరుతో దళితు లకు చెందిన సీలింగ్ అసైన్మెంట్ భూముల్లో గుడి నిర్మించిన మానేపల్లి వజ్రాల వ్యాపారి రామారావు, అతని కుమారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. కలెక్టరే ట్‌లో కలెక్టర్ హనుమంతు జెండగేకు సోమవారం వినతిపత్రం అందజేశారు. భువనగిరి మండలం పగిడిపల్లిలో దళితులకు చెందిన సీలింగ్ పట్టా భూము లపై రిలిజియస్, ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం సంబంధిత అధికా రుల నుంచి అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. సీలింగ్, అసైన్మెంట్ పట్టాలు కలిగిన బాధితులకు అన్యాయం జరుగుతుంద న్నారు. రైల్వే ట్రాక్ కోసం 61, 62, 63వ సర్వే నంబర్లల్లో ఎంత భూములు పోయిందో, అదేవిధంగా 64, 75, 76, 86, 100, 114, 126లల్లో ఎంత ప్రభుత్వ భూమి ఉందో సమగ్ర విచారణ జరపాలన్నారు. జీవ నోపాధి కోసం సీలింగ్ పట్టాలు మంజూరు చేయగా గుడి నిర్మాణంలో అట్టి భూములు కోల్పోయిన బాధితులకు ప్రస్తుతం మార్కెట్ ప్రకారం ధర చెల్లించి ఆదుకోవాన్నారు.

కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఆలేరు రూరల్, మార్చి 4: ఉపాధి పథకం హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. మండలంలోని పటేల్‌గూడెంలో సోమవారం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు నిధులను కేటాయించకపోవడం సరికాదన్నారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, విజయ, భారతమ్మ, అనిత, గౌతమి, ఉన్నారు.

భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ టౌన్, మార్చి 4: దివీస్ సంస్థలో భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎస్. రామకృష్ణ అన్నారు. 53వ జాతీయ భద్రతా వారోత్సవాలను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. దివీస్ ఉద్యోగులు, సిబ్బంది భద్రతా ప్రమాణాలు, విధానాలు ఖచ్చితంగా పాటించాల న్నారు. దివీస్ భద్రతాధికారి ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ దివీస్ కంపె నీలో ప్రతి ఏటా భద్రతా వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామని, అందుకోసం కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సుశిక్షితులైన భద్ర తా సిబ్బందితో పర్యవేక్షణ చేయిస్తున్నామన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ సంస్థ జనరల్ మేనేజర్లు జి. హేమంత్‌కుమార్, పి. శ్రీనివాస్‌రావు, పి. సుధాకర్, జి. బాలకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

చౌటుప్పల్ టౌన్, మార్చి 4: చౌటుప్పల్ పట్టణంలోని చందన స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈ నెల 3వ తేదీన 9వ తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న నిహారిక గోల్డ్‌మెడల్, తను రజత పతకం, జయసాయిరెడ్డి పార్టిసిపేషన్ మెడల్‌ను సాధించారు. జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామేశ్వరీ అభినందించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, మార్చి 4: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి కోరారు. భూదాన్‌పోచంపల్లిలో సోమవారం విలేకరులతో మా ట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగా యన్నారు. బీఆర్ఎస్ నాయకులు మండలంలోని రైస్‌మిల్లు యజమానులతో కుమ్మక్కై 'ఏ' గ్రేడ్‌గా ఉన్న వరి ధాన్యాన్ని 'బీ' గ్రేడ్‌గా కొనుగోలు చేశారని అన్నారు. పిలాయిపల్లి కాల్వ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలే దని విమర్శించారు. జూలూరు పీఏసీఎస్‌లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

భువనగిరి టౌన్, మార్చి 4: ఆత్మస్థైర్యం, ముందస్తు ప్రణాళికతో మహిళలు ముందుకు సాగాలని ఐసీడీఎస్ పీడీవో స్వరాజ్యం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలో ఎస్ఎల్ఎన్ ఎస్ డిగ్రీ పీజీ కళాశాలలో డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము ఎంచుకున్న రంగంలో రాణించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంజి రమేష్, అధికారులు హర్ష, నిఖిత, పద్మ, నర్మద పాల్గొన్నారు.

CLASSIFIEDS

LOSS OF PASSPORT

★ I, Mohammed Ghani Ahmed S/o Sirai Mohammed. R/o. H.No:5-9-197. Manyam chalka street, Nalgonda town, Nalgonda district, Telangana. have lost my original passport bearing No. B3090796. while I was traveling my old residence Jama Masjid street to Chourastha. if anyone found it, please inform me at the above address Contact No 8985686871

AJY_

కళ్యాణ వేదిక

★ తేది 10.03.2024న 1వ అన్ని కులాల వధూవరుల, వినాయక వివాహ పరిచయ వేదిక 1 సీటు 100 రూ॥లు, సాయిశ్రీ కాలనీ రోడ్ నెం. 4, ఇ.నెం. 6-2-397, ఎన్.జి. కాలేజ్ ప్రక్కన, నల్లగొండ సీట్లు 60, 9618418981, బయోడేటా

AJY_

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413365, 9985413656 7702511532

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

ఆలయాల్లో ఉత్సవాల సందడి



తుర్కపల్లి: వాసాలమర్రిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తుర్కపల్లి, మార్చి 4: మండలంలోని ముల్కలపల్లి గ్రామ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కల్యాణోత్సవాన్ని సాంప్రదయ బద్ధంగా ఒగ్గు కళాకారులు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారికి దిష్టికుంభం పోసే కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవం అనంతరం సూర్యుని ఎదుర్కోలు, బలిహారం నిర్వహించారు. భక్తులు పూనకాలతో అగ్ని గుండాలు తొక్కారు. సాయంత్రం స్వామివారికి గ్రామస్థులు బోనాలు సమర్పించారు.

ఆలయ అభివృద్ధికి కృషి : బీర్ల

మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. నియోజక వర్గం ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణం

వాసాలమర్రి గ్రామ పరిధిలోని చాంద్రాయన గుట్టపై ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయంలో సోమవారం చెన్నకేశవస్వామి కల్యాణోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో వేద బ్రాహ్మ ణులు అప్పాల గోపాలశర్మ, అప్పాల భవానంద, సత్యం ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. తదానంతరం బ్రాహ్మణులు వేద మంత్రో చ్ఛరణలతో స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. అనంతరం భక్తులు కల్యాన మూర్తులకు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు కొండ నర్సింహులు, పలుగుల భాస్కర్, దొమ్మాట బాబు సహకారంతో అన్న దానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పలు గుల నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, పలుగుల లింగయ్య, నర్సింగరావు, పలుగుల పవన్‌కుమార్, పలుగుల శ్రవణ్, పలుగుల శ్యాంసుందర్, కొక్కొండ లింగయ్య, ఎస్. మురళి, గోపాల్, రమనయ్య, జైని హరినాథ్, జైని రాజేశ్వర్ గోనె శ్రీనివాస్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠతతో కష్టాలు తొలుగుతాయి

భువనగిరి రూరల్: సప్త దేవతా విగ్రహాల ప్రతిష్టతతో భక్తుల కష్టనష్ట దుఖ బాధలు తొలిగి సుఖ శాంతులు అష్టైశ్వర్యాలు లభిస్తాయని సిద్దగురు రమణానంద మహర్షి ఉద్బోధించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శివశక్తి శిర్డిసాయి అనుగ్రహ పీఠం రమణేశ్వరంలో సోమవారం సప్త విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏడు అడుగుల కాశీ విసాలాక్షి, శివగామి మహాదేవి, నటరాజ స్వామి, లక్ష్మీదేవి, మహావిష్ణు, సరస్వతి దేవి, బ్రహ్మదేవుని లింగ ప్రతిష్ఠలు తాంత్రిక సిద్ధగురువుల ప్రతిష్ఠలు వైభవంగా జరిగాయి. సాయంత్రం సప్త దేవతల తాంత్రిక సిద్ధగురువుల సంతృప్తికై 11 రకాల లోహ శివలింగాలకు ఆదివాసాలు శయ్యాదివాసం



ముల్కలపల్లిలో మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న విప్ అయిలయ్య

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కల్యాణం

భువనగిరి మండలంలోని హన్మాపురం శివారులో గల భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, నాయకులు తోటకూరి వెంకటేష్‌యాదవ్, ఉడుత శారద ఆంజనేయులు, దయ్యాల నర్సింహ తదితరులు ఉన్నారు.



రమణేశ్వరంలో శివలింగాన్ని ప్రతిష్ఠిస్తున్న సిద్దగురు రమణానంద

మోదీ పాలనలో అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతి

భువనగిరి టౌన్, మార్చి 3: ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో మహిళలు అభ్యున్నతి సాధిస్తున్నారని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం భువనగిరిలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నారీశక్తి వందన్ మారథాన్ ప్రారంభించి మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాన మోడిదన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు ఎంజాల మల్లికా, ఎడ్ల అనిత, బురుగు రాణి, అరుట్ల స్వాతి, చిత్రలేఖ, మౌనిక, బీజేపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వి. ఉమాశంకర్‌రావు, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య కోరారు. మెగా బస్తీ సంపత్ అభినవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామన్నపేట ఎస్సీ



భువనగిరిలో మహిళా మోర్చా నారిశక్తి వందన్ ర్యాలీ

కాలనీలో మెగాబస్తి సంపర్క్ అభినవ్ కార్యక్రమం నిర్వహించారు. మోదీ హయాంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాలకు జరిపించుకోవాలన్నారు. విశ్వకర్మ పథకానికి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంతూరి సత్తయ్య, ముగ్గు నరసింహ, బట్టి రమేష్, ముత్యాల స్వామి, గాదే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'ధరణి' దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం) మార్చి 4: భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు ధరణిలో చేసుకున్న దరఖాస్తులను ఈనెల 9వ తేదీ వరకు పరిష్కరించాలని భువనగిరి ఆర్డీవో అమరేందర్ మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. భూ సమస్యలకు సంబంధించి మండలంలో ఎన్ని ధరఖాస్తులు వచ్చాయని తహసీ ల్దార్ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూసమస్యలు పరిష్క రించడానికి ప్రభుత్వం ఈనెల 1 నుంచి 9వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ధరణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో అమరేందర్

నియంతృత్వ పోకడలతో విసుగు చెందిన కౌన్సిలర్లు

మోత్కూరు, మార్చి 4: నియంతృత్వ పోకడలు, ఏకపక్ష నిర్ణయా లను సహించలేక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్క రించినట్లే మోత్కూరు మునిసిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు తిరస్కరించారని నూతనంగా ఎన్నికైన మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి(కాంగ్రెస్) అన్నారు. సోమవారం తన ఎన్నిక అనంతరం ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ చైర్‌పర్సన్ కౌన్సిలర్ల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా, పాలన సాగించి మోత్కూరును అతలాకుతలం చేశారన్నారు. కౌన్సిలర్ల వార్డుల్లో చేసే పనులు కూడా వారికి తెలిసేవి కావన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు వం గాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, కంచర్ల యాదగిరిరెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మలిపెద్ది మల్లా_రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, అంజయ్య ఉన్నారు. అనంతరం నూతన చైర్‌పర్సన్‌ను సన్మానించారు.



మాట్లాడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ కవితలక్ష్మీనర్సింహారెడ్డి

● మోత్కూరు మునిసిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. మునిసిపాలిటీలో మొత్తం 12మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతుతో చైర్‌పర్సన్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ఎనిమిది, కాంగ్రెస్‌కు నలుగురు కౌన్సిలర్లు ఉన్నారు. బీఆర్ఎస్‌లోని ఆరుగురు కౌన్సిలర్ల మద్దతుతో చైర్‌పర్సన్ స్థానాన్ని కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తుర్కపల్లి, మార్చి 4: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలోని భువనగిరి-గజ్వేల్ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ తఖియోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాగపురి సత్తయ్య(53) గ్రామంలోని బీసీ కాలనీకి మోటార్ సైకిల్(టీవీఎస్ ఎక్స్‌ఎల్) పై రోడ్డుపై నుంచి వెళ్తున్నాడు. జగదేవ్‌పూర్ నుంచి తుర్కపల్లి వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి సత్తయ్యను వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమా దంలో సత్తయ్యకు తీవ్ర గాయాలు కావడంతో బంధువులు, స్థాని కులు చికిత్స నిమిత్తం భువనగిరికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. సత్తయ్యకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి..



వలిగొండ, మార్చి 4: చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మృతిచెందాడు. ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని సుంకిశాల గ్రామంలో సుమారు 60 సంవత్స రాల వయస్సున్న వృద్ధుడు భిక్షాటన చేస్తుండేవాడు. ఫిబ్రవరి 25న మెగా గ్యాస్ కంపెనీ సమీపంలో ఓ వ్యవసాయ పొలం వద్ద ఖాళీ పురుగుల మందు డబ్బాతో నీరు పట్టుకొని తాగి అపస్మారక స్థితిలో ఉండగా ఆ గ్రామానికి చెందిన కొందరు రైతులు గుర్తించి 108 వాహనంలో చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ సలహా మేరకు అదే రోజు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు.

తప్పుల సవరణకు ప్రజాపాలన సేవా కేంద్రం



ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో మనోహర్‌రెడ్డి

మోత్కూరు, మార్చి 4: మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో పి. మనోహర్‌రెడ్డి సోమవారం ప్రారంభిం చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం గత జనవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల్లో నమోదైన తప్పులను సరి చేయడానికి ఈ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల్లో అర్హులై లబ్ధిపొందలేక పోయినవారు ఈ కేంద్రానికి వచ్చి తప్పులను సవరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో కరుణాకర్, జూనియర్ అసిస్టెంటు రచ్చ ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

మోత్కూరు, మార్చి 4: ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని అకడమిక్ మానిటరింగ్ అధికారి జె. శ్రీనివాస్ అన్నారు. మోత్కూరు ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించడానికి పలు సూచనలు చేశారు. హెచ్ఎం టి.ప్రమీల, ఉపాధ్యాయుడు ఎ.జానయ్య ఆయన వెంట ఉన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారులు జె. శ్రీనివాస్, పెసరు లింగారెడ్డి మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్ఎస్‌సీ ప్రాక్టీస్ (ప్రీఫైనల్-2 పరీక్ష) పేపర్లు పరిశీలించారు. వారి వెంట హెచ్ఎం. తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఉన్నారు.

ఉద్యమకారుడు చంద్రంయాదవ్ మృతి బాధాకరం


భూదాన్‌పోచంపల్లి, మార్చి 4: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు చంద్రంయాదవ్ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. చంద్రంయాదవ్ చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశంయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేషం, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామియాదవ్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, గుండు మధు, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చంద్రం చిత్రపటానికి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 4: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గుత్తా ఉమాదేవిప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రం పరిధిలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంజూరు చేయించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ప్రారంభిం చారు. అదేవిధంగా మండలంలోని మహమ్మదాబాద్, మల్లారెడ్డిగూడెం, రాజన్న బాయ్ గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీపీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, ప్రేమ్‌చందర్‌రెడ్డి, మల్లేపల్లి ప్రముఖరెడ్డి, మునగాల రమణారెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, సురేష్, గోవర్ధన్, ఎంపీ టీసీ నర్రి పావని, ఏపూరి సతీష్, ప్రేమ్‌చందర్‌రెడ్డి, మారయ్య, కిరణ్ ఉన్నారు.

భువనగిరిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలి

భువనగిరి టౌన్, మార్చి 3: భువనగిరి మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి సోమవారం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కావాల్సిన నిధులు, అనుమతులు, తదితరల సమగ్ర వివరాలతో త్వరలో కలవాలని సూచించారు. పట్టణ అభివృద్ధి కోసం అందరితో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. పదేళ్ల అనంతరం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌ను మంత్రి అభినందించారు. ఇదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఇప్పటినుంచే పనిచేయాలని సూచించారు.



అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డాక్టరు వంశీకృష్ణ సందర్శించారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించడంతో పాటు, పల్స్ పోలియో వ్యాక్సినేషన్ రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యధికారి ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

వలిగొండ: మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన నల్ల బాల కృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.20లక్షల ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని గౌస్‌నగర్ పంచతనయ రాయలింగేశ్వరస్వామి ఆలయంలో మాలధారణలో కార్యక్రమంలో భాగంగా శివసాములు ఇరుముడి కట్టుకున్నారు. స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు నర్సింహయాదవ్, బాల్‌రాజ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, భాస్కర్, సాయి, నిఖిల్, తదితరులు ఉన్నారు.

రామన్నపేట: మండలంలోని నిదానపెల్లిలో ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. జాబ్‌కార్డ్ వద్ద ప్రతి ఒక్కరు పనులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం వచ్చేవరకు రైతులు పంటలు సాగు చేసుకోవడానికి పనులను పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అంజిరెడ్డి, ఏపీవో వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇటీవల ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి మృతిచెందిన గట్టు చంద్ కుటుంబ సభ్యులను ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య సోమవారం పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఎమ్మార్పీఎస్(టిఎస్) జిల్లా

సంక్షిప్త సమాచారం..

అధ్యక్షుడు కె. రమేష్, ఎంఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కానుకుంట్ల స్వామి, రాజపేట ఆర్టై చిప్పలపల్లి యాదగిరి, కొంపెల్లి వెంకట్, గణేష్ ఉన్నారు.

చౌటుప్పల్ టౌన్: షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన చౌటుప్పల్ పట్టణంలోని సిద్ధి వినాయక బైక్ పాయింట్ యజమానులు రాజు, జగన్‌లకు తోటి మెకానిక్‌లు సోమవారం రూ. 70 వేలను సాయంగా అందజేశారు.

అడ్డగూడూరు: మండలంలోని బొడ్డుగూడెం పాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పదవీ విరమణ పొందిన పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పొట్టిపాక బాలరాజుని హెచ్ఎం దునుక సోమేశ్వరు, ఉపాధ్యాయులు కోక వేణ సన్మానించారు.

గుండాల: గృహజ్యోతి లబ్దిదారుల జీరో విద్యుత్ బిల్లు రాని వారి కోసం గుండాల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులు కౌంటర్‌లో దరఖాస్తు చేసుకున్నారు.

గుండాల: మండలకేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరాఠి బీరప్ప, కార్యదర్శి గంగపురం రమేశ్, రావుల మల్లేశ్, కొటారి రుద్రయ్య, మదన్‌మోహన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, దివాకర్ రెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. 60ఏళ్ల పైబడిన వృద్ధులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యురాలు చల్ల జయశ్రీ, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ఉపేందర్‌రావు, స్పందన, సిబ్బంది వెంకమ్మ, లావణ్య, రేణుక, విజయ్‌కుమార్ ఉన్నారు.

భువనగిరి టౌన్: ఎమ్మార్పీఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సదస్సును 6న భువనగిరిలో నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణమాదిగ తెలిపారు. సోమవారం భువనగిరిలో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, సందెల శ్రీనివాస్, దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్, బట్టు మహేందర్, లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: విలేకరులమని చెప్పుకొని ఇతరులను బెదిరించి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ, అడ్డగూడూరుకు చెందిన గూడేపు పరమేష్ ఈ నెల 2వ తేదీన స్థానిక ఎస్ఐపై దురుద్దేశంతో అసత్య, నిరాధార ఆరోపణలు సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేసినందున అతనిపై కోర్టు నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలేరు రూరల్: ఉపాధ్యాయులు బోధించే అంశాలను అవగాహన చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని విద్యా కమిటీ చైర్మన్ ఎం ఎల్లేష్ అన్నారు. మండలంలోని మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుందరి, మండల నోడల్ అధికారి కె. లక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు మధు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మునిసిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు దేశబోయిన చంద్రయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు అవిశెట్టి అవిలిమల్లు ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొణతం నాగార్జునరెడ్డి, అవిశెట్టి రామచంద్రు, డాక్టర్ అంజయ్య, కూరెల్ల ఉప్పలయ్య, కూరెల్ల రాములు, సురేస్, బొల్లు యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కప్పల రవి అలియాస్ పరిటాల రవిని ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రామన్నపేట పరిటాల ఎస్టేట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు తాడూరి శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు.